

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం | 23 జూన్ 2025 పేజీలు 8




# బియ్యం మాఫియా

- ప్రజాప్రతినిధులకూ వాటాలు
- ఆదోనిలో బియ్యం మాయం చేసిన దొంగలను పట్టుకోలేని పోలీసులు

పేదల బియ్యం పెద్దలు బొక్కేస్తున్నారు. గోదాముల్లో కొక్కులు పడుతున్నాయి. రేషన్ బియ్యం పెద్ద ఎత్తున మాయం అవుతున్నాయి. రేషన్ బియ్యం కోసం మాఫియా తయారైంది. ప్రజాప్రతినిధులందరికీ నెలవారీ వాటాలు అందుతున్నాయి. కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులే నేరుగా రంగంలోకి దిగి చౌక బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించేస్తున్నారు. వేల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా కర్ణాటక తదితర ప్రాంతాలకు యధేచ్ఛగా రవాణా అవుతున్నాయి. ఆదోనిలో పట్టుబడ్డ రేషన్ బియ్యం తెల్లవారేసరికి మాయం అయిన తీరు చూస్తుంటే 'పుష్పరాజ్'లు ఎంత చక్కగా పనులు చక్కబెట్టుకుంటున్నారన్నది స్పష్టం అవుతోంది. 1300 బస్తాల బియ్యం మాయమై వారం రోజులు గడుస్తున్నా దొంగలెవరన్నది పోలీసులు తేల్చలేక పోయారు. దొంగతనంగా దాచిన బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు దానికి రక్షణ కల్పించకపోవడం, రాత్రికి రాత్రే ఆ బియ్యాన్ని గోడౌన్ నుండి 'పెద్దలు' తరలించేయడం చూస్తుంటే 'అంతా ఒక్కటయ్యారు' అన్నది స్పష్టంగా అర్థమవుతోంది.

**కర్నూలు, మేజర్‌న్యూస్ బ్యూరో :**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2,437రేషన్ షాపులు ఉండగా 6,34,634 రేషన్ కార్డులకుగాను 12.65 లక్షల మంది లబ్దిదారులున్నారు. ప్రతి నెలా సుమారుగా 1,79,221 క్వింటాళ్ల బియ్యం ఉమ్మడి జిల్లాకు ప్రభుత్వం కేటాయిస్తోంది. ఇందులో సింహ భాగం చౌక బియ్యం మాఫియాకు చేరుతోంది. వైకాపా ప్రభుత్వ హయాంలో ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ బియ్యం సరఫరా చేసినా మాఫియా వాటిని కాజేస్తూ వచ్చింది. మిగతా 2లో



### ప్రభుత్వ వైద్యశాలలో
## ప్రజారోగ్యం పట్టేది ఎవరికి..!!

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** పేదల ఆరోగ్యం బాగుపడాలనే సంకల్పంతో ఏర్పాటు అయిన ప్రభుత్వ వైద్యశాలలో ప్రజారోగ్యానికి బరోసా ఎక్కడ ..పడకలు పెంచిన ప్రయోజనం లేని వైద్యసేవలు.. గ్రేడులు పెరిగాయి. మిగతా 2లో

- మందుల కొరత.. వ్యాక్సిన్ కరువు
- శస్త్ర చికిత్సలకు ఆమడదూరం
- ఏ కేసు వచ్చినా..రెఫర్ టూ కర్నూలు..
- సూరింటెండెంట్ స్థానికంగా లేకనే వైద్య సమస్యలు
- క్యాజువాలిటీలో ఎమర్జెన్సీ "సేవకులదే" రాజ్యం
- పడకలకు పెరిగినా ప్రయోజనం శూన్యం



ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాల

### ప్రైవేట్ పాఠశాలల్లో
## ఫీజుల దోపిడీ..

- ఫీజులు ఫుల్..నిబంధనలు నిల్..
- సౌకర్యాలు లేక విద్యార్థులకు తప్పని తిప్పలు
- ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి..

2లో




### తుంగభద్ర జలాశయంలో పెరుగుతున్న
## నీటిమట్టం

- 45 టీఎంసీలకు చేరిన నీటి సామర్థ్యం
- ఈ నెల 27వ తేదీన కాలువలకు నీటి విడుదల పై బెంగుళూరులో ఐసిసి సమావేశం
- జూలై1వ తేదీ లేదా..మొదటి వారంలో కర్ణాటక కోటా కింద కాలువకు నీరు విడుదల..?
- చిగురిస్తున్న రైతన్నల ఆశలు

2లో


తుంగభద్ర జలాశయంలో నీటి దృశ్యం

## భాజాపాలోకి మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ

- కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెన్షన్‌తో కమలం గూట్లోకి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు మురళీకృష్ణ భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం విజయవాడలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి ఆయనకు కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 2009లో జరిగిన ఎన్నికల్లో కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆయన కోడుమూరుఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం నుండి విజయం సాధించి 33 సంవత్సరాల వయస్సులో మిగతా 2లో


పురందేశ్వరికి పుష్పగుచ్చం అందచేస్తున్న పరిగెల మురళీకృష్ణ



## అర్హత లేని వైద్యం..

- ప్రజల జీవితాలతో చెలగాటం..
- ధనార్జనే ఆర్ఎంపిల ధ్యేయం..
- తెలిసి తెలియని జ్ఞానంతో వైద్యం
- ఆర్ఎంపిలే మెడికల్ స్టోర్లు నిర్వాహణ
- కమీషన్లతో పాటు ఖరీదైన వస్తువులు
- కోట్లకు పడగలెత్తుతున్న ఆర్ఎంపిలు
- పట్టించుకోని సంబంధిత జిల్లా వైద్యాధికారులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోల అర్హత లేని ఆర్ఎంపి వైద్యులు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. తెలిసి తెలియని వైద్యం చేస్తూ, దొరికిన కాటికి దోచుకుంటున్నారు. ఆర్ఎంపిలు చేయాల్సినదంతా ప్రథమ చికిత్స మాత్రమే వీరికి మాత్రం ఇంజక్షన్ మందు ఇచ్చే అర్హత లేదు. కానీ సంపాదనే లక్ష్యం చేసుకునేందుకు రోగులకు సెలైన్లు పెట్టడమే కాకుండా ఇంజక్షన్లు సైతం వేస్తున్నారు. మంత్రాలయం మండల పరిధిలోని మంత్రాలయం, మాధవరం, మిగతా 6లో

సూర్య www.suryaa.com

సోమవారం | 23 జూన్ 2025

# బియ్యం మాఫియా

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున బియ్యం పక్కదారి పట్టాయన్నది అనేకసార్లు స్పష్టమైంది. 2024లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారన్న సంకేతాలు వచ్చాయి. కాకినాడ పోర్డులోని ఓడలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడడంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్వయంగా ఓడరేవును పరిశీలించారు. చాలా కాలంగా దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా చ ర్చ జరిగింది. ఎండియు వాహనాల ద్వారా పంపిణీ అవుతున్న రేషన్ బియ్యం పేదలకు చేరడం లేదంటూ ఇటీవలే ఇంటింటికి రేషన్ పథకాన్ని ఆపేసిన కూటమి ప్రభుత్వం తిరిగి డీలర్ల ద్వారా పంపిణీ చేయిస్తోంది. దీంతో రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్ట పడుతుందని కూడా ప్రభుత్వ పెద్దలు చెప్పారు. ఎండియు వాహనాలతో బియ్యం పంపిణీ సౌకర్యంగా ఉందా లేక డీలర్ల దుకాణాల వద్ద పంపిణీ చేస్తే బాగుందా? అన్నది లబ్దిదారుల నుండి అభిప్రాయాలు సేకరించకుండానే దుకాణాల వద్దనే పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఇప్పుడు చౌకదుకాణాదారులు తమకు బియ్యం కొలతల్లో తక్కువగా వస్తున్నాయని బావురుమంటున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ వద్దనే బియ్యం కొలతల్లో మోసాలు జరుగుతున్నాయన్న ఆరోపణలున్నాయి. మిగిలే బియ్యం నేరుగా మాఫియాకు చేరుతోందన్న ఆరోపణలు ఎప్పటి నుండో ఉన్నాయి. రేషన్ షాపు నుండి బియ్యం తీసుకునే లబ్దిదారులు కూడా ఇంటి వద్ద వాటిని కిలో 9 నుండి 11 రూపాయలు అమ్మేసుకుంటున్నారు. అవసరమైతే రేషన్ దుకాణాదారునికే వారు అమ్మేస్తున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ నుండి 20 నుండి 30శాతం బియ్యం 'మాఫియా'కు చేరుతుండగా, ఇంటింటి నుండి బియ్యాన్ని కొనుగోలు చేసే వ్యక్తులు బియ్యాన్ని మాఫియాకు అమ్మేసుకుంటున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో పేదలకు పంపిణీ అవుతున్న బియ్యంలో సింహభాగం మాఫియాకు చేరుతోంది. రేషన్ బియ్యంతో ప్రతి నెలా కోట్ల రూపాయల వ్యాపారం యధేచ్ఛగా జరుగుతోంది. ఇందులో అన్ని వర్గాలకూ వాటాలు అందుతున్నాయన్నది నిర్వివాదమైన అంశం.

రేషన్ బియ్యంతో 'మాఫియా' కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ప్రతి నెలా ఇది అక్షయపాత్రలా తమ అవసరాలు తీరుస్తుందని తెలుసుకున్నారు. రాష్ట్రంలో అధికారం మారగానే 'బియ్యం మాఫియా' ఆయా ప్రజాప్రతినిధులను కలిసి తమకు సహకరిస్తే నెలనెలా మీ అవసరాలు తీర్చేస్తామన్న ప్రతిపాదనను తెచ్చింది. తొలుత దీనిపై పెద్దగా దృష్టి సారించని ప్రజాప్రతినిధులు ఇప్పుడు బియ్యం మాఫియాతో చేతులు కలిపారు. పెద్దలంతా గద్దల్లా మారి పేదల బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒకరిద్దరు ప్రజాప్రతినిధులు మినహా మిగిలిన వారంతా రేషన్ బియ్యం అక్రమాల్లో ఒక భాగంగా మారిపోయారు. అక్రమంగా గోదాముల్లో దాచిన 1400 బస్తాల బియ్యాన్ని ఇటీవలే పౌరసరఫరాల శాఖ, పోలీసు అధికారులు ఆదోనిలో పట్టుకున్నారు. అయితే మరుసటి రోజే ఇందులో నుండి 1300 బస్తాల బియ్యం మామయ్యాయి. అక్రమంగా నిల్వ చేసిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు గోదాముకు తాళాలు వేశారు తప్ప సీలు వేయకపోవడం గమనార్హం. రాత్రికి రాత్రే బియ్యాన్ని మాఫియా తరలించుకుపోయింది. బియ్యాన్ని తరలించిన 'పుష్పరాజ్' ఎవరో కానీ గోదాములకు వేసిన తాళాలను తెరచి తరలింపు తర్వాత తాళాలు వేసి వెళ్లిపోయారు. ఆ తర్వాత తాళాలు తెరిచిన పోలీసులకు అందులో ఖాళీ గోదాము దర్శనమిచ్చింది. 1300 బస్తాల బియ్యం లారీలతో తరలిస్తుంటే అధికారులెవరికీ సమాచారం లేదంటే వారంతా ఎంతలా మాఫియాతో కుమ్మక్కయ్యారన్నది స్పష్టమవుతోంది. రేషన్ బియ్యం మాఫియా చేతులు ఎంతలా విస్తరించాయన్నది ఈ సంఘటన స్పష్టం చేస్తోంది. ఈ మాఫియాను ఎప్పుడు అరికడతారో చెప్పడం అంత సులభమైంది కాదు.

# భాజాపాలోకి మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీలో అడుగు పెట్టారు. తదనంతరం జరిగిన రాజకీయ పరిణామాల్లో కాంగ్రెస్‌పార్టీని వీడిన ఆయన వైఎస్సార్సీపిలో చేరారు. 2019లో వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తితిదే బోర్డు మెంబర్‌గా ఆయనను ఎంపిక చేశారు. 2024 ఎన్నికలకు ముందు వైసీపీ నుండి బయటకు వచ్చిన మురళీకృష్ణ తిరిగి కాంగ్రెస్‌పార్టీలో చేరి కోడుమూరు రిజర్వుడు నియోజకవర్గం నుండి మళ్లీ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో ఆయన విజయం సాధించలేకపోయారు. ఆ తర్వాత జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షునిగా ఆయనకు అధిష్టానం అవకాశం ఇచ్చింది. అయితే, పార్టీ కార్యాలయం విషయంలో చోటు చేసుకున్న పరిణామాల్లో ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిల ఇటీవలే ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేసింది. కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన మురళీకృష్ణ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని ఆయన సొంత సొసైటీ పేరు మీదకు మార్చుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. దీన్ని నిర్ధారించుకున్న పార్టీ అధిష్టానం ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేసింది. ఇప్పుడు ఆయన భాజపా తీర్థం పుచ్చుకోవడం చర్చనీయాంశం అయ్యింది. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మిగనూరు 21వ వార్డు కౌన్సిలర్, కౌన్సిల్‌లో తెదేపాపక్షాన ఫ్లోర్‌లీడర్‌గా ఉన్న విజీఏ దయాసాగర్ కూడా కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవలే ఆయన తెదేపాకు రాజీనామా చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా భాజపా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణపరమహంస తోపాటు ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.



పార్టీ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ

# తుంగభద్ర జలాశయంలో పెరుగుతున్న నీటిమట్టం

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** కర్ణాటక,ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల రైతన్నలకు సాగునీరు, ప్రజలకు తాగునీటిని అందించే జీవనాడి అయిన తుంగభద్ర జలాశయంలో నీటిమట్టం పెరగుదలలో ఉంది.కర్ణాటక రాష్ట్రం విజయనగర (హొస్పేట్) జిల్లా కేంద్రంలో ఉన్న తుంగభద్ర జలాశయంకు ఎగువ మలేనాడు ప్రాంతాలైన శివమొగ్గ,హగుంబే, తీర్థహళ్లి, చిక్కమంగళూరు,హరిహర,ఆరావళి పర్వాతాలల్లో కురుస్తున్న వర్షాలకు వరదనీరు వచ్చి జలాశయానికి చేరుతుంది.జలాశయం పూర్తి టిఎంసిల నీటి సామర్థ్యం 100.05 ఉండగా ఆదివారం సాయంత్రం నీటి లెక్కల ప్రకారంగా 45 టిఎంసిల నీటి సామర్థ్యం నిల్వ ఉంది.1630 అడుగుల పూర్తి నీటిమట్టంకు గాను 1613.28 అడుగుల వరకు నీరు చేరింది.జలాశయానికి ఇన్‌ఫ్లో 30,594 క్యూసెక్స్‌ల వరద నీరు చేరుతుంది.మరో మూడు నాలుగు రోజుల్లో అర్థ సెంచరికి నీటి సామర్థ్యం చేరుదలలో ఉంది.ఇదిలా ఉండగా ఈ నెల 27వ తేది శుక్రవారం జలాశయం నుండి కాలువలకు నీటిని విడుదలపై నీటి సహాల సమితి (ఐసిసి) సమీక్ష సమావేశంను కర్ణాటక బెంగళూరు నగరంలో నిర్వహిస్తున్నారు. సమావేశానికి కర్ణాటక కొప్పళ జిల్లాకు చెందిన మంత్రి శివరాజ్ తంగడిగ,లోకసభ సభ్యులు, శాసనసభ్యులు,నీటి సంఘాల సభ్యులు,తుంగభద్రబోర్డు చీఫ్ ఇంజినీయర్ బసవరాజ్, అధికార వర్గాలు హజరుకానున్నారు.జలాశయంలో ప్రస్తుతం ఉన్న నీటి లెక్కల ఆధారంగా వచ్చే వర్షాలకు వరద ప్రభావం బట్టి మూడు రాష్ట్రాల పరధిలోని ఉన్న కాలువలకు ఇండేంట్ లెక్కల ప్రకారంగా నీటిని అందించడానికి చర్చించి ప్రణాళికను తయారు చేస్తారు. ముందుగా కర్ణాటక కోటా కింద జూలై 1వ తేది లేదా మొదటి వారంలో కర్ణాటక కాలువలకు నీటిని విడుదల చేస్తున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.తద్వారా ఆంధ్రా అధికారులు ఇచ్చిన ఇండేంట్ ప్రకారంగా ఆంధ్రా కోటాను కాలువలకు నీటిని విడుదల చేస్తారు.ఈ నెల 27న ఐసిసి సమావేశం నిర్వహించి జలాశయం నుండి కాలువలకు నీటిని విడుదల చేస్తార ని సమాచారం తెలుసుకున్న రైతన్నల ఆశల చిగురించారు.ఎందుకంటే అటు కార్ణాటక, ఇటు ఆంధ్రా కర్నూల్ జిల్లాలోని పశ్చిమ ప్రాంతాల చాలా మంది రైతన్నలు తుంగభద్ర దిగువ కాలువ మీద ఆధారం పడి ఉన్నారు.తుంగభద్ర జలాశయం ఎప్పుడు నిండుకుంటుందో.. కాలువకు నీరు ఎప్పుడు వస్తాయో అంటు రైతులు,ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడి..

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** విద్యార్థులను మంచిగా చదివించి ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు.ఇదే అదునుగా భావించి ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల రూపంలో భారీ దోపిడి చేస్తున్నాయి. మంత్రాలయం మండల పరిధిలో సుమారు 12 పాఠశాలలు ఉన్నాయి. జి.ఓ 1 నెంబర్ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఒకటి నుంచి 5వ తరగతి వరకు రూ.10వేలు, 6నుంచి 10వ తరగతి వరకు రూ.12వేలు, అలాగే పట్టణ ప్రాంతాల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ.11వేలు, 6నుంచి 10వ తరగతి వరకు రూ.15వేలు, నగర ప్రాంతాల్లో ఒకటి నుంచి 5వరకు రూ. 12వేలు, 6నుంచి 10వరకు రూ.18వేల వరకు వసూలు చేసుకోవచ్చని చెప్పింది. విద్యార్థులకు ప్రభుత్వం ఫీజులను ఖరారు చేసింది. ఫీజులను నియంత్రణ కోసం తల్లిదండ్రుల కమిటీలు ఏర్పాటు చేసింది. కానీ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా ఫీజులు మాత్రం అధికంగా వసూలు చేస్తున్న సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు స్థాపించి 15 సంవత్సరాలు అయినా నేటికి రేకుల షెడ్లలో తరగతి గదులు నిర్వహిస్తున్నారు. కనీసం గాలి వెళ్తున్న కూడ క్లాస్ రూమ్‌లోకి రావడం లేదు. విద్యార్థులకు వేసవి కాలం, వర్షాకాలం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు అడుకోవడానికి క్రీడా మైదానాలు కూడ కరువయ్యాయి. తాగునీరు, మరుగుదొడ్లు, గ్రంథాలయాలు, లైబ్రరీలు, కంప్యూటర్ వంటి సౌకర్యాలు కూడ కల్పించడం లేదని తల్లిదండ్రులు మండి పడుతున్నారు. చాలా ప్రైవేట్ పాఠశాలలో విద్యను బోధించడానికి ఉపాధ్యాయులకు అర్హత లేని వారిని ఉపాధ్యాయులుగా నియమించుకున్నారు. ప్రైవేట్‌పాఠశాల్లో పుస్తకాలు, బట్టలు, టై, బెల్టులు వంటి పాఠశాలయజమాన్యం అమ్మి వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారు. వీటి పేరుతో సుమారు రూ.10వేలదాక వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఐఐటి వంటి సిలబస్ పేరుతో మరో కొత్త దోపిడి మొద లు పెట్టారు. ఈ సిలబస్ కోసం అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారు.బస్సు రవాణా ఫీజులు కూడఅధికంగా వసూలు చేస్తున్నారు. అందులో పరిమితికిమించి విద్యార్థులను బస్సులో ఎక్కిస్తున్నారు. అందువలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇవన్నీ మండల విద్యాధికారులకు తెలిపిన తెలియనట్లు వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్ల యజమాన్యంతో అధికారులు కుమ్మక్కయ్యారని మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఫీజులపై నియంత్రణ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో ప్రజారోగ్యం పట్టేది ఎవరికి..!!

(మొదటి పేజీ తరువాయి)

కానీ రోగులకు అవస్థలు మాత్రం తప్పడం లేదు.. చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా రెఫర్‌టూ కర్నూలు వైద్యశాల పంపడమే అక్కడి వైద్యుల పని.. వైద్యశాలను నిత్యం పరిరక్షించుకోవాల్సిన స్థానంలో ఉండే అధికారులు సమీప ఆదోని పట్టణంలో నివాసం ఉండటం.. వారు సాయంత్రానికే సొంతూరుకు విధులు ఉండగానే వెళ్లిపోవడం లాంటి సమస్యలతో అక్కడి రోగులకు వైద్యం అందని ద్రాక్షగానే వైద్యసేవలు అందుతున్నాయి.. ఎమ్మిగనూరు ప్రాంతంలో 30 పడకలతో ఆరంభం అయిన ప్రభుత్వ వైద్యశాల ఇంతింతై.. వటుడింతై అన్నట్టు వైద్యశాలలో పడకలు వందకు పెరాగాయి కానీ రోగులక ు వంద సమస్యలు కూడా ఉన్నాయి కనీసం మందుల కొరత ఉందంటే దీనిని బట్టి అక్కడ పాలకపగ్గాలు చేపట్టిన వైద్యులకు ప్రజల ఆరోగ్యంపై ఎంత మక్కువ ఉందో అర్థం అవుతుంది. ఇకబోతే అక్కడ ముఖ్యమైన శస్త్రచికిత్సలకు రోగులు నోచుకోక పోవడం విడ్డూరంగా ఉంది.. ఒక కంటి వైద్యం, మహిళలకు సిజరిన్ కాన్పులు మినహా అన్ని శస్త్రచికిత్సలు ఆ వైద్యశాలో రోగులకు అందిచే వైద్యులు ఉన్నా వాటిని పట్టించుకున్న పాపాన పోలేదనే చెప్పాలి. వైద్యశాలను జిల్లా ఉన్నతధికారులు పరిశీలనలు చేస్తే అక్కడ జగుతున్న విధానాలు, రోగులకు ఉన్న ఇబ్బందులు అర్థం అవుతుంది. ఈఎన్‌టి, డెంటల్, జనరల్ సర్జన్ , ఆర్థో విభాల ఇక్కడ చాలా కీలకం అయినా వాటిలోనే అనేక లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. వారు చిన్న పాటి శస్త్ర చికిత్సలను కూడా చెయ్యడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. పేరుకేమో 100 పడకల వైద్యశాల అయినప్పటికి అక్కడ అన్నీ సమస్యలే డ్యూటి డాక్టర్లు తమ తమ ప్రైవేట్ వైద్యశాలల్లో విధులు చేపట్టడం తప్ప అత్యవసర కేసులను పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. క్యాజువాలిటీని నిత్యం అక్కడ ఉన్న చిన్న ఉద్యోగులు చూసుకుంటున్నారు అంటే ప్రజా వైద్యం పట్ల వైద్యులకు ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతుంది. స్థానికంగా ఉండే సీనియర్ వైద్యులకు వైద్యశాల భాద్యతలు ఉంటే కొంద వరకు అయినా వైద్యసేవలు రోగులకు అందుబాటులో ఉంటాయనేది పై అధికారులు తెలుసుకోవాలి.ఆవిదమైనటువంటి చర్యలు తీసుకుని ప్రజారోగ్యానికి బరోసా ఇవ్వాల్సి ఉంది. అత్యవసర కేసులకు క్యాజువాలిటీ నుండి నేరుగా జిల్లా కేంద్రలకు రోగులను పంపడంపై ప్రభుత్వ వైద్యశాలపై ఆశలు నీరుగారుతున్నాయి. అలాంటి పరిస్థితి ఉన్న నేపద్యంలో రోగులు వైద్యశాలకు ఎందుకు వెళ్లాలో అర్థం కాని పరిస్థితులు ఉన్నాయి. ఆ వైద్యశాలలో దాదాపుగా 13 మంది వైద్యులు ఉన్నా కానీ సేవ చేసే సిబ్బందికి కొరత లేదు అయినా ఆ ఏరియా వైద్యశాల కంటే పల్లెటూరిలో ఆర్ఎంపిలు పెట్టుకునే ప్రథమ చికిత్స కేంద్రాలు నయం అంటున్నారు. దీనిని బట్టి ప్రభుత్వ వైద్యశాలలో పరిస్థితులు ఎంత ఘోరంగా ఉన్నాయో ఉన్నత అధికారులు తెలుసుకోవాలి.



అత్యవసర సేవల్లో చికిత్సలు అందించేది డాక్టర్లనా(ఫైల్)

# ఇంటి పట్టాల విషయంలో మోసపోవద్దు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**



మాట్లాడుతున్న వెంకటరామరాజు

నగరంలో కొంతమంది బ్రాహ్మణ పెద్దలు ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇస్తుందని చెప్పి చాలామంది బ్రాహ్మణుల దగ్గర డబ్బులు వసూలు చేసి నకిలీ పట్టాలు ఇవ్వడం జరిగిందని కావున ఇళ్ల పట్టాల విషయంలో మోసపోవద్దని ఏపి బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకట రామరాజు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇళ్ల పట్టాల విషయంలో ప్రభుత్వం ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, బ్రాహ్మణ బంధువులు ఎవ్వరు కూడా ఈ వదంతులు నమ్మవద్దన్నారు. ఈ విషయమై కర్నూలు త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అలాగే దోషులను కఠినంగా శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ, కలెక్టర్‌లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి ఎంకె నాగరాజులు పాల్గొన్నారు.

# నేడు నగరపాలకలో ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమీషనర్ యస్ రవీంద్రబాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10.30గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైన స్థానిక సమస్యలుంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్దేశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందన్నారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు.

# దర్గాల నిర్వహణ పై దుష్ప్రచారాలు చేయడం తగదు



మాట్లాడుతున్న దర్గా నిర్వహకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో ఉన్న హజరత్‌శేక్షావలి,హజరత్ షాషావలి తాతల దర్గాల నిర్వహణపై కొంత మంది దుష్ప్రచారాలు చేయడం తగదని నిర్వహకులు షాఫిర్‌ఖాన్, ఇతరులు అదివారం అన్నారు.కొంత మంది రౌడి మూకలు ,ఆకతాయులు మద్యం సేవించి వాళ్ళే గొడవలు పడి కావాలని దర్గా నిర్వహకులపై నేట్టేస్తు న్నారని చెప్పారు.దర్గాకు వచ్చిన వారిని డబ్బులు అడుగుతున్నారని లేనిపోనివి చెబుతు విడియాలను చిత్రికరించి దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.వక్ఫ్‌బోర్డును తప్పుదోవా పట్టిస్తున్నారని చెప్పారు.దర్గాకు వచ్చే భక్తులను ఇబ్బంది కలిస్తు లేనిపోని ప్రచారాలు చేస్తే ఇలాంటి పనులను పునఃరుద్దరిస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వలి,మల్లయ్య పాల్గొన్నారు.

# పెండేకల్‌ఆర్‌ఎస్ లో ఉచిత కంటి వైద్య శిబిరం



**తుగ్గలి,మేజర్ న్యూస్ :** తుగ్గలి మండలం పరిధిలోని పెండెకల్లు ఆర్ ఎస్‌లోఆదివారంసుఖీభవ, సుశీల నెత్రాలయ ఆసుపత్రి, డోన్ పాలి క్లినికి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది.ఈ సందర్భంగా వైద్యులు రోహిత్, రాఘవేంద్ర వచ్చిన రోగులకు కంటి చికిత్సలు నిర్వహించడం జరిగింది. కంటిలో శుక్లం ఉన్న వారికీ ఉచితంగా ఆపరేషన్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మధు యాదవ్ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# అహోబిలంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం గ్రామంలో ఆదివారం ఉదయం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ జరిగింది. నంద్యాల జిల్లా ఎస్పీ అధి రాజ్ సింగ్ రానా ఆదేశాల మేరకు, డీఎస్పీ ఆళ్లగడ్డ కె. ప్రమోద్ కుమార్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అహోబిలం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది.ఈ ఆపరేషన్‌ను ఆళ్లగడ్డ రూరల్ సీఐ డి. మురళీధరురెడ్డి, శిరివెళ్ల సీఐ, ఎం. దస్తగిరి బాబు, చాగలమర్రి, దొర్నిపాడు, శిరివెళ్ల పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్ ఐ ల సమన్వయంతో విజయవంతంగా చేపట్టారు.ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 5 మోటార్ సైకిళ్లు,ఇరువురు వ్యక్తుల వద్ద నుండి 10 లీటర్ల సారా సీజ్ చేశారు. అలాగే అహోబిలంలో రౌడీషీటర్లు, అనుమానితుల ఇండ్లలో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐలు మురళీధర్ రెడ్డి, దస్తగిరి బాబులు మాట్లాడుతూ ఈ ఆపరేషన్ ప్రజల భద్రతను బలోపేతం చేయడం,చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం, శాంతి భద్రతల పరిస్థితిని మెరుగు పరచడం లక్ష్యంగా నిర్వహించబడిందన్నారు.






# వైద్య, ఆరోగ్య శాఖలో జరిగిన బదిలీల పట్ల సంతృప్తి

**సంతృప్తి వ్యక్తం చేసిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అతి పెద్ద శాఖగా వివిధ కేటగిరీల ఉద్యోగులను ఎక్కువగా కలిగిన వైద్య, ఆరోగ్య శాఖలో జరిగిన బదిలీల పట్ల పూర్తి సంతృప్తిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా పక్షాన సంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప అన్నారు, ఆదివారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పై ఎప్పటికప్పుడు అటు ఉన్నతాధికారులను, ఇటు ఉద్యోగులను, ఉద్యోగ సంఘాలను సమన్వయం చేసుకుంటూ ఉద్యోగుల బదిలీల గురించి తగు సూచనలు జారీ చేస్తూ బదిలీలు అత్యంత పారదర్శకంగా జరగడానికి ఇందుకు కృషి చేసిన వైద్య, ఆరోగ్య శాఖ సత్య కుమార్ యాదవ్ కు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు, బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడానికి కృషి చేసిన ప్రత్యేక కారదర్శి టి.కృష్ణ బాబు, వైద్య ఆరోగ్య శాఖకి డైరెక్టర్లకు ధన్యవాదములు తెలిపారు. సంఘాల ఆఫీస్ బేరర్లకు సంబంధించి సాధ్యమైనంత వరకు ఉద్యోగులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా రిటెన్షన్ లు, పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని తమ సంఘం ద్వారా తెలియజేస్తున్నామని, వైద్య, ఆరోగ్య శాఖ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు ప్రజలకు అందించే విధంగా ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు పని చేస్తాయని తమ వంతు కర్తవ్యాన్ని శక్తి వంచన లేకుండా నిర్విస్తామని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పక్షాన తెలియజేస్తున్నామని అన్నారు, రాష్ట్రం లో ఎక్కడైనా బదిలీలలో పొరపాట్లు, తప్పులు జరిగితే తమ దృష్టికి తీసుకుని రావాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నామని, వాటిని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లి సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేసారు, ఈ కార్యక్రమములో జిల్లా కోశాధికారి శ్రీనువాసులు, జిల్లా సహా అధ్యక్షులు శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, దేవిడ్ సుందరం, విజయలక్ష్మి, మహిళా కార్యవర్గ సభ్యులు ప్రభావతి, లక్ష్మీ దేవమ్మ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 12వ పిఆర్‌సి కమిటీని నియమించాలి

**:– ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయిలను చెల్లించాలి**
**:– డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరెకృష్ణ**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించిన 12వ వేతన సవరణ సంఘాన్ని నియమించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు విడతల కరువు భత్యాన్ని ప్రకటించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరెకృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రాముడు, గట్టు తిమ్మప్పలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బిర్లాగేట్ దగ్గర ఉండే డిటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కరెకృష్ణ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో పదోన్నతులు పొందిన బదిలీ కాబడిన ఉపాధ్యాయులందరికి క్యాడర్ స్రెంత్ అప్‌గ్రేడ్ చేసి, రిఅపోర్సోనేట్ అయిన ఉపాధ్యాయులందరికి జీతాలు చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి, డిఏ సరెండర్ లీవ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్, ప్రావిడెంట్ ఫండ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాధ్యులు రత్నం ఏసేపు, మజహర్ బాష, జిల్లా కమిటీ సభ్యులు రోషన్న, ఈశ్వర్‌రెడ్డి, రామన్న, ముద్దు రంగప్ప, వెంకటేశప్ప, నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు

# దుర్భరంగా గ్రామీణ ప్రాంత ప్రజల పరిస్థితి



శ్రామిక సర్వే చేస్తున్న సిఐటియు నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ విధానాల వల్ల గ్రామీణ పాంత్ర ప్రజలు, నిరుద్యోగుల పరిస్థితి దుర్బరంగా ఉందని సిఐటియు జిల్లా నాయకులు శ్రీధర్ యాదవ్, ఓల్డ్ సిఐటియు ఉపాధ్యక్షులు రామ కృష్ణలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కేతవరం గ్రామంలోని గ్రామీణ సమగ్ర శ్రామిక సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేతవరం గ్రామంలో ప్రజలకు ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక సగంరోజులు వ్యవసాయ కూలీలు, మిగతా రోజులు గ్రానైట్ కార్మికులుగా, మిగతా రోజులు లోడింగ్, అన్‌లోడింగ్ ఆటోలు వేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. దీనంతటికి కారణంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలేనని మండిపడ్డారు. కావున తక్షణమే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఉపాధి హామీ పథకంలో తక్కువగా ఇస్తున్న వేతనాన్ని పెంచి గ్రామప్రజలను ఆదుకోవాలన్నారు. అలాగే కేతవరం గ్రామానికి రోడ్డు త్వరగా పూర్తి చేయాలని, ఏపి టూరిజం ను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేతవరం గ్రామ శాఖ సిఐటియు నాయకులు మేకల రంగస్వామి, వెంకటేశ్వర్లు, సూర్య నారాయణ, నాగరాజు, మురళీ, రవి, మధు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యోగా వల్ల పరిపూర్ణ ఆరోగ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రతినిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తద్వారా ప్రతి ఒక్కరూ యోగ నేర్చుకోవాలని యోగ గురువు వెంకటాద్రి అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో ఆదివారం రోటరీ క్లబ్ సమావేశం రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పాస్ట్ ప్రెసిడెంట్ విశ్రాంతి ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణు గోపాల్,బ్యాంకుబాలిరెడ్డి, శబరీష్‌సత్యనారాయణ, పేరూరు విజయ్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి,పోలేపల్లి సత్యనారాయణ, ప్రముఖ న్యాయవాది సుబ్బారెడ్డి, బైసాని రవి ప్రకాష్, మాటీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి ప్రసంగించారు. యోగ గురువు, ఉపాధ్యాయులు వెంకటాద్రిని రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సభ్యులందరూ శాలువతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు.




యోగ గురువును సన్మానిస్తున్న దృశ్యం

# దినచర్యలో సైక్లింగ్‌ను భాగం చేసుకోవాలి

**:– యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడు అవినాష్ శెట్టి**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరు తమ దినచర్యలో సైక్లింగ్‌ను భాగం చేసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఫిట్‌నెస్ లభిస్తుందని యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడు అవినాష్ శెట్టి అన్నారు. ఆదివారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో సైక్లింగ్ ర్యాలీని శాయి కర్నూలు సెంటర్ ఇంచార్జ్ చంద్రశేఖర్, హ్యాండ్ బాల్ కర్నూలు జిల్లా సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్రారెడ్డి, యోగా క్రీడాకారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా అవినాష్ శెట్టి మాట్లాడుతూ శాయి ఆద్వర్యంలో గత 27వారాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం సైక్లింగ్ సండే కార్యక్రమంతో ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అభినందనీయమన్నారు. శాయి హ్యాండ్ బాల్ శిక్షకులు జతిన్, యోగ గురువు మునిస్వామి, మహేష్, సీనియర్ క్రీడాకారుడు ధన ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.


సైకిలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

# ఆధ్యాత్మిక చింతనతో మనశ్శాంతి – బి.సి రాజారెడ్డి


భక్తులకు వడ్డిస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ప్రతి ఒక్కరూ అత్యాధ్మిక చింతన అలవర్చుకోవడం ద్వార మనశ్వాంతి చేకూరుతుందని బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. ఆదివారంనాడు బనగాన పల్లె సమీపంలోని రవ్వలకొండలో వెలిసిన శ్రీ పూదోట లింగావ దూత స్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆరాధనా మహోత్సవాలకు బి.సి రాజారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా పూదోట లింగావదూత స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులక స్వయంగా వడ్డించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బి.సి రాజారెడ్డి వారి అతిధ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సూత్రాన్ని తాను విశ్వసిస్తానని ప్రతి ఒక్కరూ మానవ సేవలో తనవంతు సహాయం చేయాలని సూచించారు. ప్రతి ఏటా పూదోట లింగావదూత స్వామి క్షేత్రంలో ఆరాధన మహోత్స వాలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు.

# యువతపోరునువిజయవంతం చెయ్యండి

**★వైకాపా రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ పిలుపు**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో 2024 ఎన్నికల ముందు కూటమి పాలకులు యువతకు ఇచ్చి హామీలు అమ లు చెయ్యకుండా ఏడాది కాలంగా నిర్లక్ష్యం చేస్తున్న నేపద్యంలో ఈ నెల రాష్ట్ర వ్యాప్తంగా మన వైకాపా అధినేత జగనన్న పిలుపు మేరకు యువతపోరు కార్యక్రమం చేపట్టబో తున్నాం కావున జిల్లా కలెక్టర్ కార్యాలయా ల ముందు దర్నా కార్యక్రమం యువత పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చెయ్యా లని వైకాపా రాష్ట్ర యువజన విభాగం ఉపా ద్యక్షులు బుట్టా ప్రతుల్ యువతకు పిలుపు నిచ్చారు. ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి పాలకులు ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు అందిస్తాం అని ప్రగల్భాలు పలికి జగనన్న ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలు దాదాపు 3 లక్షల మేర తొలగించి యువతనోట్లో మట్టికొట్టారని ఆరోపించారు. డిగ్రీ పట్టా చేతికి తీసుకున్న యువతీ , యువకులు ఉద్యోగ అవకాశాలు లేక రోడ్డున పడి ఉంటే వారి ఇచ్చిన హామీ మేరకు 3 వేల రూపా యలు నిరుద్యోగ బృతి అటకెక్కించారని దీనితో ఒక్కొక్కరికి 36 వేల రూపాయలు ప్రభుత్వ బకాయి పడిందన్నారు. ఏడాదిగా బకాయి పడ్డ నిరుద్యోగ బృతి తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ కల్పన చేపట్టక, నిరుద్యోగబృతి ఇవ్వక పేదల కుటుంబాలతో చెలగాటం ఆడుతున్న కూటమి నేతల మెడలు వంచి యువతకు తగు న్యాయం చెయ్యాలనే సంకల్పంలో ముందుకు పోతున్న వైకాపా అధినేత జగనన్నకు అండగా నిలిచి యువత కోసం చేపట్టిన పోరుబాటను విజయవంతం చెయ్యాలన్నారు.


విలేఖర్లతో మాట్లాడుతున్న బుట్టా ప్రతుల్

# ఘనంగా ఎస్‌పి.బాలు జయంతి వేడుకలు


ఎస్‌పి బాలుకు నివాళులర్పించి జ్యోతి ప్రజ్వళన చేస్తున్న దృశ్యం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** గాన గంధర్వుడు ఎస్‌పి బాల సుబ్రమణ్యం 80వ జయంతి వేడుకలు, ప్రపంచ సంగీత దినోత్స వాన్ని ఆదివారం రాత్రి స్థానిక టీజీవి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వ హించారు. ముందుగా జ్యోతి ప్రజ్వళన చేశారు. అలాగే ఎస్‌పి బాలు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాయకులు టి బాల కామేశ్వరరావు, టి హనుమంతరావు, గాయనీ మణులు పి రాధిక, ప్రియాంక, సుబ్బలక్ష్మిలను సత్కరించారు. ఈ సందర్బంగా పత్తి ఓబులయ్య మాట్లాడుతూ ఎస్‌పి బాలసుబ్రమణ్యాం జయంతి, ప్రపంచ సంగీత దినోత్సవం కలిపి నిర్వహించడం సంతో షంగా ఉందన్నారు. ఇకపై కర్నూలు ప్రజలకు వినోదం కల్పించడం కోసం ప్రతి ఆదివారం ఇతర ప్రాంతాల నుంచి కళాకారులను ఆహ్వానించి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. సంగీత సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు విరివిగా నిర్వహించాలని సంస్థ గౌరవ చైర్మన్ టీజీ వెంకటేష్ కోరినట్లు తెలిపారు. ఈ సత్కార సభలో బిసి సంఘం నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు, పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రంగారెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ చిన్నరాముడు, కెవి రమణతో పాటు కార్యక్రమాల కన్వీనర్స్ బిఎస్ ఎన్ రావు, కె బాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. బాల కామేశ్వరరావు మాట్లాడుతూ నెల్లూరులో జన్మించిన బాలసుబ్రమణ్యం సినీరంగం లో ఒక గిన్నిస్ రికార్డును సృష్టించారన్నారు. తెలుగు, తమిళ, కన్నడ ఇతర భాషల్లో 40వేల పాటలు పాడిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. అనంతరం గాయనీ, గాయకులు బాలసుబ్రమణ్యం, ఘంటసాల, పి సుశీల, లీల జిక్కి పాడిన అనేక సినిమా పాటలను పాడి ప్రేక్షకులను అలరించారు.

## నేడు మండలంలో పిజిఆర్ఎస్ నిర్వహణ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**

సి.బెళగల్‌మండలంలో తహశీల్దార్ కార్యాలయం,ఎంపీడీఓ కార్యా లయం నందు సోమవారం అధికారులు పిజిఆర్ఎస్ నిర్వహించను న్నారు.ఈ కార్యక్రమం ద్వారా తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ వెంకటలక్ష్మి మండల కార్యాలయం నందు ఎంపీడీఓ రాణెమ్మ ప్రజలనుండి వినతులను స్వీకరించి పరిష్కరించేదరు.ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకువాలని మండల అధికారులు సూచించారు.

# త్రాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు

**:– కమీషనర్ రవీంద్రబాబు**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలో నాట్–పబ్లిక్ హెల్త్ కార్మికుల సమ్మె నేపథ్యంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు తెలిపా రు. ఆదివారం ఆయన అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా విభాగం తో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న నాన్ పబ్లిక్ హెల్త్ కార్మికులు వేతనాల పెంపు విషయమై సమ్మెలోకి వెళ్లారని అయినప్పటికీ నగరంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రోజువారి కాలకృత్యాల్లో నీరు నిత్యవసరమని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొంతమంది తాత్కాలిక కార్మికులతో నీటి సరఫరా మెరుగ్గా చేస్తున్నామన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే ట్యాబ్ ఇన్‌స్పెక్టర్, సంబంధిత సచివాలయంలో అమినిటీస్ కార్యదర్శిని సంప్రదించాలని కోరారు. మొదట్లో కొరత ఇబ్బంది కలిగినప్పటికీ ఇప్పుడు వాటిని దాదాపు అధిగమించామని పేర్కొన్నారు.


నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమీషనర్

# దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామికి విశేషంగా పూజలు



స్వామి వారికి పూజలు చేస్తున్న అర్చకుడు మనోహర్‌స్వామి, మాళమ్మదేవి

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద మండలం ప్రసిద్ధ శైవ క్షేత్రం దేవరగట్టు మాళమల్లేశ్వర స్వామి వారికి ఆదివారం భక్తులు విశేషంగా పూజలు చేశారు.స్వామి వారికి ఉదయాన్నే ఆలయ అర్చకులు గిరిస్వామి, మనోహర్‌స్వామి రుద్రాభిషేకం,బిల్వార్చాన, పుష్పార్చన, మహామంగళారతి పూజలను చేశారు,అమ్మ వారికి కుంకుమ,బండారు అర్చన పూజలు చేశారు.భక్తులు మండలం నుండి కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గోన్నారు.స్వామి,అమ్మ వారికి ప్రత్యేకంగా పూజలు చేయించి మోక్కుబడులను తీర్చుకున్నారు.ధైవదర్శనం చేసుకున్నారు.వచ్చిన భక్తులకు అర్చకులు తీర్ధప్రసాదాలు అందించారు.కమిటి సభ్యులు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది.

## టంగుటూరు పెద్దమ్మను దర్శించుకున్న బి.సి రామ్‌నాథ్ రెడ్డి


అమ్మవారిని దర్శించకుంటున్న బి.సి రామ్‌నాథ్ రెడ్డి

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** బనగా నపల్లె మండల పరిధిలోని టంగుటూరు గ్రామ దేవత శ్రీ పెద్దమ్మ తల్లిని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సోదరుడు బి.సి రామనాథ రెడ్డి ఆదివా రంనాడు దర్శించుకున్నారు. గ్రామానికి చెందిన ధనుంజయ రెడ్డి పెద్దమ్మ వారికి మొక్కు తీర్చుకునే కార్యక్రమం కోసం వారిని ఆహ్వానించగా వారు హాజరై కార్యక్ర మంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ సరైన సమయంలో వర్షాలు పడి రైతులంతా పాడిపంటలతో తులతూగాలని రాష్టం సుభీక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు టీడీపీ నాయకులు బాణా లక్ష్మికాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బొల్లవరంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని బొల్లవరం గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున కార్డన్ సర్చ్ నిర్వహించినట్లు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కార్డన్ సర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. తెల్లవారుజామున నేర చరిత్ర గల పలు ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తనిఖీల్లో సరైన ధృవపత్రాలు లేని 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనబడితే పోలీ సులకు తెలియజేయాలని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, రోడ్డు ప్రమాదాలు, తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. అల్లర్ల జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీసులు, నంద్యాల స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

# వర్షం కోసం గంగమ్మకు పూజలు



వర్షం కోసం గంగమ్మ పూజకు బిక్షాటన చేస్తున్న మహిళలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమై న గోనెగండ్లలోఆదివారం వర్షం కోసం గంగమ్మ పూజలు చేసేందుకు గాను మహిళలు గంపలో గంగమ్మ తల్లి విగ్ర హంకు పూలు, వేపమట్టలు పెట్టి ప్రత్యేక పూజలు చేసి ఇళ్లు ళ్లు తిరుగుతూ బిక్షాటన చేస్తున్నారు. వర్షాలు కురియాలి వాన దేవుడా. పంటలు పండాలి వానదేవుడా అంటు పాటలు పాడుతూ ఇంటి ంటి దగ్గర బిక్షను తీసుకొని గ్రామం మొత్తం తిరుగుతున్నారు. అలాగే గ్రామంలోని దేవాల యాల దగ్గరకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. గ్రామంలో ఇంటింటి తిరిగి సేకరించిన ధాన్యంనుగ్రామంలోని దేవాలయం దగ్గర వండి దైవానికి ప్రసాదం సమర్పించి అనంతరం అన్నదానం చేస్తున్నారు. అలాగే పెద్దనేలటూరు, చిన్ననేలటూరు, గంజహళ్లి, బైలుప్పల, గాజులదిన్నె తదతరి గ్రామాలతో పాటు పలు గ్రామాలలో రోకలికి కప్పను. వేపమండలను కట్టి కప్పపై నీళ్లు పోస్తు వర్షం కురియాలని పాటలు పాడుతూ వీదుల్లో తిరగడం పరిపాటి. ఇలా పూజలు చేయడం వల్ల వర్షాలు కురుస్తాయని ప్రజల నమ్మకం.

## పూదోట లింగావధూత ఆరాధాన మహోత్సవాల్లో పాల్గొన్న ఫిరోజ్



అన్నదానం చేస్తున్న ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కానాల గ్రామంలో వెలిసిన శ్రీ పూదోట లింగావధూత మఠంలో ని జ్ఞాన కేంద్రంలో జరిగిన ఆరా ధన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం భక్తాదుల కోసం ఆలయ ఈఓ సి. వేణునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాల మద్దిలేటి, శ్రీనివాస్ రెడ్డి, రితీష్ రెడ్డి, లాయర్ అనీఫ్, లాయర్ పిడిహెచ్ బాబు, నీటి సంఘం చైర్మెన్ తోట జగన్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

**:– జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ :– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ విక్రమసింహ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, జిల్లావ్యాప్తంగా ఉన్న రౌడీసీటర్లను సంబంధిత పోలీస్‌స్టేషన్లకు పిలిపించి స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు కౌన్సిలింగ్ ఇచ్చారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఆదివారం జిల్లాలోని అన్ని స్టేషన్లలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్లు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండ దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వేముల వెంకటేష్ ఆశయాలను కొనసాగిస్తాం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు స్వర్గీయ వేముల వెంకటేష్ ఆశయాలను కొనసాగిస్తామని జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల లక్ష్మీకాంతయ్య అన్నారు. ఆదివారం నగరంలోని బిసి భవన్‌లో వేముల వెంకటేష్ సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, బిసి నాయకులు మాధవి, చల్లా వెంకటేశ్వర్లు, అయ్యన్న యాదవ్, మద్దయ్య, చంద్రశేఖర్ యాదవ్, వడ్డెర సంఘం నేతలు రామసుబ్బయ్య, చంద్రికమ్మ, రామకృష్ణ, సర్వేశ్వర బాబు, రాఘువేంద్ర, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



వేముల వెంకటేష్‌కు నివాళులర్పిస్తున్న బిసి నాయకులు

# భాజాపాలోకి కౌన్సిలర్‌దయాసాగర్

★ తెదేపాకు ఇటీవలనే రాజీనామా
★ పురంధేశ్వరీ సమక్షంలో భాజాపా తీర్థం
★ రానున్న కౌన్సిల్‌కు భాజాపా కండువాతో కౌన్సిలర్ ..?

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ తెదేపా ఫ్లోర్ లీడర్ దయాసాగర్ ఇటీవలనే తెదేపా కు గుడ్‌బై చెప్పిన విషయం పాఠకులకు విదితమే.. ఆయన ఆదివారం రాష్ట్ర భాజాపా అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సమక్షంలో విజయవాడ పార్టీ కార్యాలయం లో కషాయం కండువా కప్పుకున్నారు. ఆయనను ఎమ్మిగనూరు ప్రాంతం నుండి సాదరంగా భాజాపాలోకి చిన్నమ్మ ఆహ్వా నించారు. ఈసందర్భంగా దయాసాగర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టప డిన వారికి గుర్తింపు లభించడం లేదన్నారు.




దయాసాగర్‌ను భాజాపాలోకి ఆహ్వానిస్తున్న పురంధే శ్వరీ దగ్గుపాటి

కొత్తగా వచ్చి చేరిన వారికి అక్కడ విలువలు ఉన్నాయని కానీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు అసలు పట్టించుకునే వారు కరువయ్యారని తెలిపారు. వైకాపా ప్రభు త్వంలో ఎమ్మిగనూరు మున్సిపాల్ 34 వార్డుల్లో తాను 21 వ వార్డు నుండి అత్యధిక మెజార్టీ సాదించినా ప్రయోజనం లేదన్నారు. గత వైకాపా పాలనలో గెలిచామన్న ఆనం దం పడాల్లో కూటమి అధికారం చేపట్టాక కౌన్సిలర్‌గా గుర్తింపు ఇవ్వకపోవడంతో భాదపడలో అర్థం కాలేకనే తెదేపాను వీడటం జరిగిందన్నారు. ఆయన బాటలో మరీ కొందరు సీనియర్ నాయకులు కూడా పార్టీ వీడే ఆలోచనలో ఉన్నారని గతంలో వెల్లడించిన దయాసాగర్ రాజకీయాల్లో ఎవరిదారి వారిది కానీ ఆ యోచనలో ఉన్న మాట వాస్తవంగానే ఉందన్నారు. ఇక ఎమ్మిగనూరు మున్సిపాలీటిలో ఈ నెల జరగబోయే సమావేశానికి దయాసాగర్ కషాయి కండువతో హాజరు అయితే ఒక కౌన్సిలర్ తెదేపా ఖాతానుండి తొలిగినట్టు కనిపిస్తుంది.

# గ్రామస్థాయిలో వైకాపాను బలోపేతం చెయ్యాలి

★గ్రామ కమిటీల నియామకంలో బుట్టా నీలకంఠప్ప

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** 2029 ఎన్నికల నాటికి గ్రామస్థాయిలో వైకాపాను బలోపేతం చెయ్యాలని వైకాపా సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠప్ప పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆది వారం నందవరం మండలంలోని గురజాల, రయచోటి, మిట్టసో మాపురం, కె. పేట, ఇబ్రహింపురం, టి సోమలగూడూరు, పొనకల దిన్నె, చిన్నకొత్తిలి, పెద్దకొత్తిలి, జొహరాపురం, గంగవరం గ్రామాల కు గ్రామ కమిటీలు నియామకం చేపట్టారు. మండల పార్టీ క న్వినర్ శివారెడ్డిగౌడు సమక్షంలో చేపట్టిన ఈ కమిటీలకు అద్యక్షుడు, ప్రదాన కార్యదర్శులు, సహాయ కార్యవర్శులను ఒక్కో గ్రామానికి 9 మందిని నియమించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ఓటమి పీడకలగా మర్చిపోయి 2029 ఎన్కిల్లో వైకాపా గెలుపే లక్ష్యంగా ప్రతి అడుగు వెయ్యాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరిని కలుపుకుని పోతూ కూటమి పాలకులు ప్రజలకు హామీలు అందించకుండా పోతున్న విషయాలు నిత్యం ప్రజల్లో చర్చపెట్టాలన్నారు. వచ్చె ఎన్నకలు ప్రతి గ్రామంలో వైకాపా మెజార్టీ తీసుకురావడాకి కృషి చెయ్యాలన్నారు. అనంతరం ఆయనకు వివిద గ్రామ కమిటిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెఆర్ లక్ష్మికాంతరెడ్డి, విరుపాక్షిరెడ్డి, రామకోటిరెడ్డి, వెంకటరామిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్‌తో దేశాభివృద్ధి

– 8500 గ్రామ పంచాయతీల్లో అభివృద్ధే ధ్యేయం
– డోన్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర– భారీ కారు, బైక్ ర్యాలీ



పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**డోన్, మేజర్‌న్యూస్ :** దేశ ప్రజల కోసం గ్రామ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు వికసిత్ భారత్‌తో దేశాభివృద్ధి చెందుతుందని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు, కాపు రామచంద్రా రెడ్డిలు పేర్కొన్నారు. డోన్ పట్టణంలో పార్టీ ఆదేశాల మేరకు అభిరుచి మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు కాపు రామచంద్రా రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. భారీ సంఖ్యలో కారు, బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. డోన్‌లో కనీవినీ ఎరుగని విధంగా పూల వర్షం కురిపిస్తూ ర్యాలీ సాగింది. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అభివృద్ధి జరిగితేనే దేశాభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రధాని



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

నరేంద్ర మోడి గ్రామాలను అభివృద్ధి చేసేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించారని అన్నారు. గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా దేశంలోని 24 రాష్ట్రాలు, 68 జిల్లాలు, 8500 గ్రామ పంచాయతీల్లో సంకల్ప యాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కొన్ని ప్రాంతాల్లో ప్రజలకు తెలియకపోవడంతో నష్టపోతున్నారని అన్నారు. గ్రామ స్థాయిలో అవగాహన కల్పించి పథకాల గురించి వివరిస్తున్నామని అన్నారు. వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవం వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. విశాఖలో జరిగిన యోగా కార్యక్రమం ప్రధానికి సంతోషం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా బీజేపీలో పలువురు చేరారు. అనంతరం అభిరుచి మధు, కాపు రామచంద్రా రెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల ర్ మేడా మురళీధర్, చల్లా దామోదర్ రెడ్డి, ఎస్‌వి రమణ, హేమసు ందర్‌రెడ్డి, నిమ్మకాయల సుధాకర్, లింగన్న, పాల్గొన్నారు.

## జేశాప్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్యామ్ కుమార్ ఎన్నిక

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నంద్యాల కర్నూలు ఉమ్మడి జిల్లాల ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆళ్లగడ్డ 6టీవీ రిపోర్టర్ శ్యామ్ కుమార్‌ను జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశం భవనం లో జేశాప్ కమిటీ సమావేశం అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణ రెడ్డి, వెంకట్ రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్ తదితరులు హాజరయ్యారు.



సూర్య



# అర్హత లేని వైద్యం

(మొదటిపేజి తరువాయి..)



ఆర్ఎంపి వైద్యుల వద్ద ఉన్న మందులు

చిలకలడోన, మాలపల్లి, రచ్చుమర్రి, కల్లుదేవకుంట, బుదూరు, సూగురు, వగరూరు, సింగరాజహళ్ళి,చట్నేపల్లి, తిమ్మాపురం, సుంకేశ్వరి గ్రామాల్లో సుమారు 100కు పైగా ఆర్ఎంపిలు ఉన్నారు. వీరంతా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్నారు. కొందరు గ్రామాల్లో ప్రథమ చికిత్సకేంద్రం పేరిట క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు. బెడ్లు ఏర్పాటు చేసి సెలైన్లను పెడుతున్నారు. రోగి ప్రాణాల మీదకి వచ్చేదాక తెలియక వైద్యం చేస్తారు. ఆరోగ్యం క్షిణిస్తే చేతులెత్తేసి తమ చేతకాదని వైద్యం కోసం పెద్ద ప్రైవేట్ హాస్పిటలకు రెఫర్ చేస్తుంటారు. ఇక్కడ కూడ 20శాతం, 30శాతం కమీషన్ ఇవ్వడం తో వారికి రెఫర్ చేస్తుంటారు. ఆర్ఎంపిలు విచ్చలవిడిగా వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నప్పటికీ అవగాహన లేకపోవడంతో ప్రజలు ఆసుపత్రులకు వెళ్లక చాలామంది ఆర్ఎంపిల వద్ద వైద్యం చేసుకుంటున్నారు. ఇదే అదునుగా భావించి కొందరు ఆర్ఎంపిలు డబ్బుకోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇప్పటికై సంబంధిత అధికారులు వీరిపైన చర్యలు తీసుకుంటున్నారా లేదా నిద్రావస్థలో ఉన్నారా లేదా వీరి దగ్గర లంచాలు తీసుకుంటున్నారా



సెలెన్ పెట్టిన ఆర్ఎంపి వైద్యులు

అని ప్రజలు ఆరోపిస్తున్నారు. కేవలం ప్రథమ చికిత్సకే పరిమితం కావాల్సినన ఆర్ఎంపి డాక్టర్లు ఎంబిబిఎస్ వైద్యులుగా అవతారం ఎత్తి వచ్చిరాని వైద్యం చేస్తున్నారు. చిన్న గాయాలైతే కట్టు, కుట్లు కట్టడం, జ్వరం వస్తే పారాసెట్‌మాల్ టాబ్లెట్ ఇవ్వడం వరకే ఆర్ఎంపిలు పరిమితం కావాలి. కాని స్టట్స్కోప్ మెడలో వేసుకొని రోగులకు పరీక్షిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో సర్జరీలు కూడ చేస్తున్నారు. ఆర్ఎంపిలు మాత్రం అవేవి ఆలోచించకుండా వారి వద్దకు వచ్చిన పేషంట్లకు స్టెత్‌స్కోపుతో రోగిని పరీక్షించి బిపీ ఎంత ఉందని ఇవేమి చూడకుండా చికిత్సలు చేస్తున్నారు. ఇదే అదునుగా చూసుకొని నీకు టైఫాయిడ్ ఉంది లేదా మలేరియా ఉంది లేదా మీకు రక్తకణాలు చాలా తగ్గాయని భయబ్రాంతులను చేసి ఇంజక్షన్లుల, ఫ్లూయిడ్స్‌కు రూ.500 నుండి 700వరకు దోచుకుంటున్నారు. క్లినిక్ వచ్చినన పేషంట్లు వరుసగా మూడు రోజులు వరకు చికిత్స చేస్తున్నారు. ఈ పద్దతిలో ఆర్ఎంపిలు ఈ దందా కొనసాగుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత వైద్యాధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆర్ఎంపిలు నిర్వహిస్తున్న వైద్యంపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లాలో ముమ్మరంగా పోలీసుల కార్డెన్ సెర్చ్

– 25 వాహనాలు, 60 లీటర్ల నాటుసారా స్వాధీనం



కార్డన్ సర్చ్ చేస్తున్న పోలీసులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా పోలీసులు ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఆత్మకూరు, నంద్యాల, ఆళ్లగడ్డ సబ్ డివిజన్‌లలోని, నందికొట్కూరు, కొత్తపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని, నందికుంట, ఆళ్లగడ్డ రూరల్, మహానంది, అహోబిలం, బొల్లవరం, తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆళ్లగడ్డ రూరల్ సిఐ మురళీధర్ రెడ్డి, శిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు, చాగలమర్రి, దొర్నిపాడు, శిరివెళ్ల, సబ్ ఇన్‌స్పెక్టర్లు, నందికొట్కూరు టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. క్యూఆర్‌టి సిబ్బంది, పోలీసులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లల్లో తనిఖీ చేసి సరైన ధృవపత్రాలు లేని 25 వాహనాలు, 60 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అల్లర్లకు పాల్పడకుండా ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉండాలని కోరారు.

## యువత పోరును జయప్రదం చేయండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైసీపీ నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 23 సోమవారం యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు సురేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు, తదితర హామీలు ఏమయ్యాయని అన్నారు. నేడు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు. యువత పోరుకు విద్యార్థులు, నిరుద్యోగులు తరలి రావాలని అన్నారు.

## వైసిపి రాష్ట్ర అంగన్‌వాడీ వింగ్ సెక్రటరీగా రెడ్డి మంజులత

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి రాష్ట్ర అంగన్‌వాడి వింగ్ సెక్రటరీగా రెడ్డి మంజులతను నియమించారు. ఈ సందర్భంగా మంజులత వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డిని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసింది. జిల్లాలో పార్టీకి మార్గనిర్దేశకుడిగా, కార్యకర్తలకు మార్గదర్శిగా ఎస్‌వి మోహన్‌రెడ్డి ఉజ్వల నాయకత్వం కొనసాగుతుందని రెడ్డి మంజులత అన్నారు. వైసిపి రాష్ట్ర అంగన్‌వాడి వింగ్ సెక్రటరీగా ఎన్నికైన రెడ్డి మంజులతను ఎస్‌వి మోహన్‌రెడ్డి అభినందించారు. అలాగు పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్‌ను ఆయన నివాసంలో రెడ్డి మంజులత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంజులత మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా మహిళల సాధికారతకు కృషి చేస్తానని, ప్రజల మద్దతు పెరిగేలా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుధవార పేట వైసిపి యువత, కిషోర్, మహేష్, చిన్న కుమార్, బబ్లు, రాహుల్, పుల్లయ్య, వంశీ, సినప్ప, నిఖీల్, లడ్డూ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేస్తాం

– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుడ్డా శ్రీకాంత్ రెడ్డి



హాజరైన ప్రజలు



సభలో మాట్లాడుతున్న బుడ్డా శ్రీకాంత్ రెడ్డి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** బీజేపీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తామని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుడ్డా శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా విజయోత్సవ సభను ఉయ్యాలవాడలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్థుడైన ప్రధానమంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు. ఈ విషయం ప్రపంచంలోని అన్ని దేశాలు గమనిస్తున్నాయని అన్నారు. మన ఆయుధాలను మన డిఆర్‌డిఓ సొంతంగా తయారు చేసే స్థాయికి చేరుకుందన్నారు. ఇకపై ఆయుధాల కోసం ఏ దేశంపైన ఆధారపడాల్సిన అవసరం లేదన్నారు. 11 సంవత్సరాల క్రితం దేశం ఎలా ఉంది ప్రస్తుతం దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయి అనే విషయాన్ని ప్రజలందరూ గమనించాలని అన్నారు. దేశ ప్రజల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్, విద్యార్థుల కోసం భేటి పడావో భేటి బచావో, ఉచిత రేషన్ బియ్యం సరఫరా, గృహ నిర్మాణ పథకాలు లాంటి ఎన్నో సౌకర్యాలను ప్రజలకు కల్పిస్తుందన్నారు. వికసిత భారత లక్ష్యంగా పని చేస్తున్న ప్రధానమంత్రికి మనమందరం అండగా నిలబడాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ స్థాయిలోని సమస్యలను తెలుసుకోవడానికి ఇకపై ప్రజలందరికి తాము అందుబాటులో ఉంటామని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కారం కోసం తాము అధికారుల ద్వారా చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ పార్టీ మండల అధ్యక్షులు కొత్తమిద్దె శ్రీరామ్ కుమా ర్, కోవెలకుంట్ల సీతారామయ్య, మండల ఉపాధ్యక్షులు శ్రీరాములు, పార్టీ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, సలిపెల రాజగోపాల్ రెడ్డి, జనసేన నాయకులు నరసింహులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**నంద్యాల,మేజర్‌న్యూస్ బ్యూరో :**

ఈ నెల 23వ తేదీ సోమవారం ఉద యం 9-30 గంటలకు నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు దరఖాస్తుల ప్రస్తుత సమాచారాన్ని "meekosam.ap.gov.in" వెబ్సైట్ లో తెలుసుకోవడంతో పాటు తమ అర్జీలను కూడ నమోదు చేసుకోవచ్చున్నారు. అర్జీదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డాక్టర్ రవికృష్ణకు లయన్స్ క్లబ్ ఆత్మీయ సత్కారం

**నంద్యాలకు డాక్టర్. రవి కృష్ణ సేవలు వెలకట్ట లేనివి: లయన్స్ క్లబ్**
**సామాజిక సేవలు నిరంతరం కొనసాగిస్తాం: డాక్టర్ రవి కృష్ణ.**




డాక్టర్ రవి కృష్ణకు ఆత్మీయ సత్కారం చేస్తున్న నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఆదివారం స్థానిక మధుమణి సమావేశ భవనంలో నంద్యాల లయన్స్ క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశం లో డాక్టర్ రవి కృష్ణకు సభ్యులు ఆత్మీయ అభినందన సత్కారం చేశారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ అభినందన కార్యక్రమంలో, డాక్టర్ రవి కృష్ణ గత మూడు దశాబ్దాలుగాచేస్తున్న వివిధ సామాజిక, సాంస్కృతిక, క్రీడా సేవలను అభినందిస్తూ, ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి కందుకూరి రంగస్థల పురస్కారం మరియు ఐఎంఏ జాతీయ సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు గజ మాల, తలపాగా,శాలువలు,జ్ఞాపికలు అందించి ఘన సత్కారం చేశారు.ఈ సందర్భంగా సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్సంస్థల మాజీ చైర్మన్,రాష్ట్రతెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్,నంద్యాలజిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీఅధ్యక్షులు భవనాసి నాగమహేష్,కళారాధన ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్ ,కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్ , లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రవి కృష్ణ గత 30 సంవత్సరాలుగా వైద్యునిగా విశిష్ట సేవలు అందించడమే కాకుండా కళారాధన ద్వారా కళా సాంస్కృతిక సేవలు, లయన్స్ క్లబ్ ద్వారా సామాజిక సేవలు,నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా దివ్యాంగుల సేవా కార్యక్రమాలు, ఐఎంఏ ద్వారా వైద్య శిబిరాలు, పలు క్రీడా సంఘాల ద్వారా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ నంద్యాలకు,నంద్యాల ప్రజలకు చేసిన సేవలు వెలకట్ట లేనివన్నారు.సామాజిక, సంక్షేమసేవాకార్యక్రమాలలో అవిశ్రాంతంగా అలుపెరుగని రీతిలో నిరంతరం చేస్తున్న కృషి విశిష్టమైనదన్నారు. గతంలో కూడా డాక్టర్ రవి కృష్ణ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం, కళారత్న హంస పురస్కారాలు అందించిన విషయం గుర్తుచేసుకున్నారు.రవికృష్ణ సేవలను గుర్తించి అవార్డులు అందించినరాష్ట్ర ప్రభుత్వానికి లయన్స్ క్లబ్ధన్యవాదాలు తెలియజేసింది.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తన కళారంగ,సామాజిక సేవలు, క్రీడా కార్యక్రమాలు, దివ్యాంగుల సేవలను నిరంతరం కొనసాగిస్తానని ప్రకటించారు. లయన్స్ క్లబ్ సభ్యునిగా 30 సంవత్సరాలుగా కొనసాగుతున్నానని,సభ్యులు అందించిన ఆత్మీయ సత్కారానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ సేవా సంస్థల మాజీ చైర్మన్ ఏ వి ఆర్ ప్రసాద్, సూరన సరస్వత సంఘం అధ్యక్షులు సహదేవుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు భవనాసి నాగ మహేష్, గురు రాజా స్కూల్ డైరెక్టర్ షావలి రెడ్డి, బవిరీసెట్టి శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, కసెట్టి వేణు మాధవ్, రవి ప్రకాష్, ఆంజనేయులు గుప్తా, బైసాని రమేష్,కూరప్రసాద్, పోసిన సుబ్బారావు, రైల్వే రామన్న, వెంకటేశ్వర్లు,రావుస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య, శ్రీరామ డిజిటల్స్ చంద్రమోహన్, బాబురావు, ఇమ్మడి రామకృష్ణుడు, రాహుల్ గ్రాఫిక్స్ చంద్రమౌళీశ్వర రెడ్డి, శివకుమార్ రెడ్డి, ఆడిటర్ వంక దారి భరత్ సోమేసుల నాగరాజు, తోట శ్రీనివాస్, కిషోర్, పవన్, మేడ చంద్రశేఖర్, రత్న కుమార్, రాజ్ పవన్, మనోజ్, వీరాంజనేయులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జేసాప్ బలోపేతానికి కృషి చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేసాప్)బలోపేతానికి ప్రతిఒక్క జర్నలిస్టు కృషి చేయాలని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విజయభాస్కర్ అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ ఆవరణలోని మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం వార్తల సేకరణలో ఒత్తిడికి గురవుతూ ఉంటారని అలాంటి సమయంలో క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. ప్రతిఒక్కరు ఏదో ఒక క్రీడలో పాలుపంచుకోవాలనే ఉద్దేశ్యంతో జేసాప్ను దివంగత జేసాప్ వ్యవస్థాపకుడు దుర్గారావు ఏర్పాటు చేశారని అన్నారు. జేసాప్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం నిత్యం క్రీడలకు సంబంధించి పోటీలను నిర్వహిస్తామన్నారు. వచ్చే నెల శ్రీలంక దేశం కొలంబోలో జరిగే జర్నలిస్టుల క్రీడా పోటీలలో పాల్గొనేందుకు జేసాప్ను ఆహ్వానం లభించిందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉండే జర్నలిస్టులు కొలంబోకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడుగా చిరంజీవి(తెలుగుప్రభ బ్యూరో), ఉపాధ్యక్షుడు మిన్నెల్ల, ప్రధాన కార్యదర్శి ఎన్‌బి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్యామ్(ఆళ్లగడ్డ), కోశాధికారి శివరాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు విజయ్, భార్గవ్ (తుగ్గలి), సురేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులుగా బి మోహన్ (ఆంధ్రజ్యోతి), అబ్రహం (నంద్యాల), రవికుమార్, జర్మియా, ప్రకాష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, జిల్లా ఇంచార్జ్ రమణారెడ్డి, ఉమ్మడి జిల్లా నుంచి జర్నలిస్టులు పాల్గొన్నారు.




జేసాప్ నూతన కార్యవర్గం

# పంటలకు స్థిరీకరణ మద్దతు ధర ప్రకటించాలి

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** రైతులకు శాపంగా మారుతున్న వ్యవసాయ నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేసి రైతులు పండిస్తున్న పంటలకు స్థిరీకరణ మద్దతు ధర ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య పేర్కొన్నారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ బిల్లేకల్ గ్రామ శాఖ మహాసభ ర్యాలీతో బయల్దేరి పతాకాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడి వ్యవస్థకు కేంద్రప్రభుత్వం కొమ్ముకాస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం మూడవ సారి అధికారం లోకి వచ్చిన తరువాత మైనార్టీలపై అదివాసులు, దళితులపై, మహిళలపై దాడులు పెరిగిపోయాయి. నరేంద్ర మోడీ ఏకపక్ష నిర్ణయం వలన ప్రజలకు ఒరుగపెట్టిందేమి లేదు. ఎన్నికల సమయంలో మోడీ ఉపన్యాసాలు చేస్తూ, అధికారంలోకి వస్తే విదేశాల్లో ములుగుతున్న నల్లడబ్బును బయటకు తెచ్చి ప్రతి ఒక్కరికి రూ.15లక్షలు ఖాతాలోకి జమ చేస్తామని, నిరుద్యోగులకు, ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు తాగునీరు, సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ, అత్యధిక వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలంటే తక్షణమే హగిరిపై వేదావతి ప్రాజెక్టును ఏనిమిది టిఎంసీల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని, ఆస్పరిలోని అన్ని చెరువులకు హంద్రీనీవా ద్వారా నీటిని పంపాలని ప్రతి ఒక్క ఎకరాకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం బిలేకల్ గ్రామ శాఖ నూతన కమిటీ కార్యదర్శి జయరాముడు, సహాయ కార్యదర్శిగా నాగేష్, హేమంత్, రంగస్వామిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, కృష్ణమూర్తి, సీపీఐ సహకార కార్యదర్శి రాజశేఖర్, ఏపి రైతు సంఘం, ఏఐవైఎఫ్, డిహెచ్‌పిఎస్, మండల అధ్యక్ష, కార్యదర్శి బడేసాబ్, సీపీఐ నాయకులు రంగన్న, రంగప్ప, నాగేష్, వీరేష్, హనుమంతు, రామాంజనేయులు, పులికొండ, ఏఐవైఎఫ్ మండల నాయకులు సురేష్, రాజశేఖర్, వంశీ, నాగరాజు, యువరాజ్, తదితరులు సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.




## ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని రైతు ఆత్మహత్య



మృతుని (ఫైల్‌ఫోటో)

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** పెండేకల్లు గ్రామానికి చెందిన యువ రైతు నాగభూషి రాజశేఖర్ అనే రైతు ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు వివరాలు ఇలా ఉన్నాయి పెండేకల్లు గ్రామానికి చెందిన యువ రైతు నాగభూషి రాజశేఖర్ అనే రైతు వ్యవసాయం చేసుకొని జీవనం కొనసాగించేవాడని అతనికి సొంత పదం ఎకరా ఇరవై 20 సెంట్లు తోపాటు 8 ఎకరాలు కవులు చేసుకొని జీవం కొనసాగించేవాడని తల్లి రమణమ్మ తెలిపింది అయితే పొలం కోసం చేసినప్పులను ఎలా తీర్చాలని మనస్థాపన గురై ఆదివారం ఎవరు ఇంటిలో లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకి పాల్పడాలని ఈ విషయం తెలుసుకొని తల్లి రమణమ్మ కేకలు వేయడంతో ఇంటి పక్కన వాళ్ళు కేక వినబడడంతో హుటాహుటిన సంఘటన చేరుకొని ఆ రైతును కాపాడేందుకు ప్రయత్నించారు అయితే ఆ రైతు అప్పటికే అక్కడక్కడ మృతి చెందినట్లు తల్లి రమణమ్మ తెలిపారు తల్లి రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు అతనికి భార్య అనసూయ ఇద్దరు కుమారులు ఉన్నారు.

# పదవీ విరమణ ప్రభుత్వ ఉద్యోగులకు తప్పనిసరి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారందరికి పదవీ విరమణ తప్పనిసరి అని నంద్యాల మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి అన్నారు. అల్లూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉద్యోగం చేస్తూ శనివారం పదవీ విరమణ చేసిన సివి కొండారెడ్డి పదవీ విరమణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదవీ విరమణ అనంతరం ఆయనకు ఆయురారోగ్యాలు కల్పించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఈ బాధ్యతకు కొండారెడ్డి నూరు శాతం న్యాయం చేశారని ప్రశంసించారు. కొండారెడ్డి దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు పున్య లక్ష్మీదేవి, ఉయ్యాలవాడ సింగిల్ విండో మాజీ చైర్మెన్ బుడ్డా విశ్వనాథ్ రెడ్డి, ఎంఈఓ-1,2 రఘురాం రెడ్డి, వీరప్రతాప్ రెడ్డి, అల్లూరు గ్రామ ఉప సర్పంచు బోరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, న్యాయవాది మల్లికార్జున్ రెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు కూడాల నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కొండారెడ్డి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్‌లలో పోలీసులు రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. రౌడీ షీటర్లు, నేర చ రిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని పోలీసులు సూచించారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. నిరంతరం మీపై నిఘా ఉంటుందని తెలిపారు. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పేదలకు పొలం, ఇంటి స్థలం ఇవ్వాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పేదలకు ఇంటి స్థలం, పొలం ఇవ్వాలని ఆర్‌ఎస్‌పి జిల్లా కన్వీనర్ సుబ్బరాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సర్వేతో రైతులకు న్యాయం జరగడం లేదని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల గురించి పట్టించుకోవడం లేదని గ్రామాల్లో నాయకులు, విఆర్ఓలు, తళారులు చెప్పినట్లే చేస్తున్నారని అన్నారు. భూసర్వేలో ప్రభుత్వం ఇచ్చే సీలింగ్ భూములను వెనక్కి తీసుకుని పేద రైతులకు వారి భూములను అప్పగించాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు.

# మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

**- ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా**



మాట్లాడుతున్న ట్రాఫిక్ సిఐ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. శ్రీనివాస్ సెంటర్, సంజీవ్ నగర్ గేట్, మున్సిపల్ ఆఫీస్, పద్మావతి నగర్, ఆత్మకూరు బస్టాండ్, తదితర ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 18 మంది మైనర్లకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున జరిమానా విధించడంతో పాటు కౌన్సలింగ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాల ని అన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ముఖ్యమైన ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అతివేగంగా వాహనాలు నడిపి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోరాదని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు రోడ్డు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించడంతో పాటు మైనర్ డ్రైవింగ్ ప్రోత్సహించరాదని అన్నారు.

సూర్య www.suryaa.com

సోమవారం | 23 జూన్ 2025

# పారాణి ఆరక ముందే భర్తను హత్య చేసిన నవ వధువు

**:- పోలీసుల అదుపులో భార్య ఐశ్వర్య, అత్త సుజాత :- బ్యాంకు మేనేజర్ పరారీ**



ఐశ్వర్య,తేజేశ్వర్‌లపెళ్లిఫోటో

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** పారాణి ఆరక ముందే నవ వధువు(భార్య) భర్తను హత్య చేసిన సంఘటన కర్నూలు జిల్లా పిన్నాపురంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం గద్వాలకు చెందిన ప్రైవేటు సర్వేయర్ తేజేశ్వర్ కర్నూలు జిల్లా కల్లూరు మండలానికి చెందిన ఐశ్వర్యను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కర్నూలులోని ఓ ప్రైవేటు బ్యాంకులో పనిచేస్తున్న మేనేజర్ తిరుమలరావుకు ఇది నచ్చక తేజేశ్వర్‌ను ఎలాగైనా అంతమోదించాలని పథకం పన్ని పథకం ప్రకారం వేరేవారి ద్వారా ఓర్వకల్లు ప్రాంతంలో ఓ ప్రైవేటు భూమిని సర్వే చేయాలని గద్వాల నుంచి కర్నూలుకు పిలిపించుకుని పిన్నాపురం వద్ద హత్య చేసి చెరువు గట్టున పడేశారు. గద్వాలలో ప్రైవేటు సర్వేయర్ తేజేశ్వర్ కనబడుట లేదని అక్కడ ఫిర్యాదు చేయగా ఫోన్ ఆధారంగా గద్వాల పోలీసులు శనివారం కర్నూలుకు చుట్టుపక్కల పోలీస్ స్టేషన్‌లను విచారిస్తూ తిరుమలరావు కుటుంబ సభ్యుల ఫోన్‌లను ట్యాప్ చేశారు. పిన్నాపురం ప్రాంతం వద్ద శవం ఉన్నట్లు గుర్తించి కొందరు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న గద్వాల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతిచెందిన వ్యక్తిని తేజేశ్వర్ గా గుర్తించారు.



మృతిచెందిన తేజేశ్వర్(ఫైల్)

వెంటనే పాణ్యం పోలీసులకు సమాచారం ఇవ్వగా పాణ్యం పోలీసులు ఆ శవానికి పంచనామ నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు తేజేశ్వర్‌కు చెందిన బంధువులు తేజేశ్వర్‌ను చంపిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని పోస్టుమార్టం వద్ద గొడవ చేయడంతో మూడవ పట్టణ పోలీసులు ఎలాంటి గొడవ జరుగకుండ చర్యలు తీసుకుని తేజేశ్వర్ శవాన్ని గద్వాలకు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పాణ్యం పోలీసులు తిరుమలరావు, భార్య ఐశ్వర్య, అత్త సుజాతతో పాటు మరికొంత మంది హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో పాణ్యం పోలీసులు భార్య ఐశ్వర్య, అత్త సుజాతలను అదుపులోకి తీసుకోగా ప్రైవేటు బ్యాంకు మేనేజర్ తిరుమలరావు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# త్రాగునీటి కొళాయిలకు పాచి పట్టిన నీరు

**త్రాగేందుకు ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు బిరడాలు లేని కొళాయిలలో మురుగునీరు నిలువ**



కొళాయిలకు వస్తున్న పాచి పట్టి దుర్వాసనతో కూడిన పచ్చటి నీరు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో గత కొన్ని రోజులుగా త్రాగు నీటి కొళాయిలకు పాచి పట్టి దుర్వాసనతో కూడిన పచ్చటి నీరు ప్రజలకు సరఫరా అవుతుంది. దీంతో గ్రామస్తులు ఆ నీటిని త్రాగేందుకు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో 25వేల జనాభా ఉంది. గ్రామానికి ఎస్ఎస్ ట్యాంక్ ఉంది. అక్కడి నుంచే త్రాగునీరు కొళాయిలకు నీరు సరఫరా అవుతుంది. అయితే నీటి శుభ్రపరచడంలో సిబ్బంది అశ్రద్ధ కారణంగా కొళాయిలకు పచ్చటి పాచి పట్టిన నీరు వస్తుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చెడువాసనతో కూడిననీరుకొళాయిలకురావడంతో ప్రజలు త్రాగేందుకు ఇబ్బందిగా ఉందని గ్రామస్థులు తెలుపుతున్నారు. గ్రామంలో ఎస్ఎస్ ట్యాంక్ ఉన్నప్పటికి గ్రామానికి గత 15 ఏళ్లుగా నాలుగు రోజులకు ఒక్కసారి 45 నిమిషాల పాటు మాత్రమే నీరు విడుదల అవుతుంది. నాలుగు రోజులకు ఒక్కసారి వచ్చేనీరుపాచిపట్టి దుర్వాసనతో ఉండటం.. అదే నీటిని నాలుగు రోజులు నిలువ ఉంచుకొని వాడుకోవాల్సిన పరిస్థితి రావటంతో



కొళాయిగుంతలో నిలిచిన వర్షపునీరు

గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే గ్రామంలోని కొన్ని కొళాయిలకు బిరడాలు లేక పోవడం.భూమిమట్టం కంటే లోతులో కొళాయి ఉండటం కారణంగా వర్షంపునీరు,మురుగునీరు కొళాయిలలోకి వెళ్లి మెయిన్ పైపులోకి ఆనీరు కలుస్తుంది. దీంతోఆనీటిని త్రాగిన వారుఅంటురోగాల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కావున పంచాయతీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఎస్ఐని ఢీకొట్టిన న్యాయవాది

**:- మద్యం మత్తులో హల్‌చల్ సృష్టించిన న్యాయవాది**






న్యాయవాదిని విచారిస్తున్న ట్రాఫిక్ సిఐ, పోలీసుల అదుపులో న్యాయవాది కారు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**

నగరంలోని ఆసుపత్రి ఎదురుగా విధులు నిర్వహిస్తున్న త్రీ టౌన్ ఎస్ఐ ఆశాలతను మద్యం మత్తులో ఉన్న న్యాయవాది శ్రీనివాసులు కారుతో ఢీకొట్టిన సంఘటన నగరంలో సంచలనం సృష్టించింది. ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ తెలిపిన వివరాల మేరకు న్యాయవాది శ్రీనివాసులు రాజ్ విహార్ సెంటర్ నుంచి ఏపి39కెఎల్ 0199అను నెంబరు గల కారును మద్యం సేవించి నడుపుతూ సి క్యాంపు వైపు వెళుతుండగా మార్గ మధ్యలో బుధవార పేట మెడికల్ కాలేజీ గేట్ ఎదురుగా బైక్‌పై వెళ్తున్న జయచంద్ర అనే వ్యక్తిని ఢీకొట్టి, కొంతముందుకు వచ్చిన తర్వాత సత్యనారాయణ అనే బైకిస్టును ఢీకొట్టగా బైక్ దాదాపు 100మీటర్ల దూరం ఎగిరిపడింది. అనంతరం రమాదర్శన్ హోటల్ ప్రాంతంలో ఎస్ఐ ఆశాలతను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో జయచంద్ర, సత్యనారాయణలకు స్వల్ప గాయలు కాగా ఎస్ఐ ఆశాలతకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీస్ సిబ్బంది ఎస్ఐని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే న్యాయవాది శ్రీనివాసులు కారును కలెక్టరేట్‌లో పెట్టి అక్కడి నుండి హుడాయించారు. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ వెంటనే ఆ కారును స్టేషన్‌కు తరలించి కారు నెంబర్ ఆధారంగా కారు న్యాయవాది శ్రీనివాసులుది అని గుర్తించి అతనిని పిలిపించి అదుపులోకి తీసుకోని విచారించారు.అయితే ఆ న్యాయవాదిని విడిపించేందుకు కలెక్టరేట్‌కు చేరుకున్నారు.ఈ విషయమై న్యాయవాది పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వెలుగోడు పట్టణంలో దారుణం

**ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసిన 15 ఏళ్ల మైనర్ బాలుడు**

**వెలుగోడు మేజర్ న్యూస్ :**

వెలుగోడు పట్టణంనకు చెందిన ఆరేళ్ళ బాలిక పై అదే గ్రామానికి చెందిన 15 ఏళ్ల మైనర్ బాలుడు అత్యాచారం చేసిన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలికకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులకు అత్యాచార ఘటన విషయాన్ని బాలిక తెలిపింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మకూరు డి ఎస్పీ రామాంజినాయక్ , ఆత్మకూరు రూరల్ సి. ఐ సురేష్ కుమార్ రెడ్డి బాధితులను విచారించి పొక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ చెప్పారు.

# విద్యా దోపిడీ..గ్లోబల్ జీనియస్ పేరుతో ప్రచార్భాటం..!!

**పెట్రోల్ బంకు ప్రక్కనే పాఠశాల నిర్మాణ పనులు..**
**జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన విధ్యార్థి నాయకులు..**
**అడ్మిషన్ చెయ్యోద్దని అధికారులు ఆదేశాలు..**
**అయినా అడ్మిషన్లు చేసుకుంటున్న యాజమాన్యం..**

**దేవనకొండ,మేజర్ న్యూస్ :** ప్రస్తుత హై టెక్నాలజీలో కూడ నేటి సమాజంలో భహిరంగంగా జరుగుతోన్న దోపిడీలలో విధ్యా దోపిడీ అత్యధికంగా ఉన్న సంగతి తెలిసిందే.విధ్యార్థుల భవిష్యత్తును ఏ మాత్రం పట్టించుకోకుండా కేవలం తమ వ్యక్తిగత లాభార్జనే ధ్యేయంగా ముందుకెళుతూ నూతన పాఠశాల నిర్మాణ విషయంలో ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలి రాజకీయ,అధికారులు అండదండలతో నిర్మాణాలు చేపట్టి విధ్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారు. ఇందులో భాగంగానే అమాయక పేద విధ్యార్థులను దోచుకునేందుకు మండల కేంధ్రమైన దేవనకొండ నందు పత్తికొండ-కర్నూలు ప్రధాన రహదారిలోని భారత్ పెట్రోలు బంకు ప్రక్కనే జీనియస్ గ్లోబల్ పేరుతో ఓ ప్రైవేట్ పాఠశాలకు నిర్మాణ పనులు చేపడుతూ సిద్ధం చేస్తోంది.అక్కడ పెట్రోల్ బంకు ఉందన్న విషయం తెలిసినా మరియు పాఠశాలకు ప్రభుత్వం అనుమతులు లేనపట్టికీ ప్రచార్భాటాలు చేస్తూ అడ్మిషన్లు చేసుకుంటు న్నారు.ఈ విషయంపై విధ్యార్థి నాయకులు ఇప్పటికే జిల్లాలోని విధ్యాశాఖాధికారి,కలెక్టర్‌కు ఫిర్యాదులు చేయడం జరిగింది.దీంతో




నూతన పాఠశాల,(ఇన్‌సెట్లో)పాఠశాలకు వెళ్లే గేటు,పక్కనే పెట్రోలు బంకు

అక్కడ అడ్మిషన్లు చేయకూడదని స్థానిక అధికారులకు ఆదేశించడంతో అనుమతులు వచ్చే వరకు అడ్మిషన్‌లు జరపకూడదని పాఠశాల జయమాన్యం వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందని సమాచారం.అయితే వారు మాత్రం అధికారుల ఆదేశాలు ఏ మాత్రం పట్టించుకోకుండా యధావిధిగా అడ్మిషన్లు చేసుకోవడం గమనార్హం.

**రెండ్రోజులలో అనుమతులు వస్తాయి : కరెస్పాండెంట్ :** దేవనకొండలో నిర్మాణం చేపడుతూ అడ్మిషన్లు చేసుకుంటున్న జీనియస్ గ్లోబల్ పాఠశాల కరెస్పాండెంట్‌ను చరవాణి ద్వారా వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని పాఠశాల అనుమతులు కొరకు ఇప్పటికే స్థానిక అధికారుల నుండి నివేధికలు పంపాము.ఆ పత్రాలు జిల్లా విధ్యాశాఖ అధికారి దగ్గర ఉన్నాయని కాబట్టి మరో రెండు రోజులలో డిఇఒ నుండి అనుమతులు స్థానిక అధికారులకు పంపుతారని చెప్పడం కొసమెరుపు



యంఇఒ తిమ్మారెడ్డి

**అనుమతులు లేవు విధ్యార్థులు మోసపోకండి : యంఇఒ తిమ్మారెడ్డి :** స్థానిక గ్లోబల్ జీనియస్ ప్రైవేట్ పాఠశాల గురించి మండల విధ్యాశాఖాధికారి తిమ్మారెడ్డిని సూర్య ప్రతినిధి వివరణ కోరగా ఆయన మాట్లాడు తూ ఆ పాఠశాల గురిం చి మాకు కూడ ఫిర్యాదులు రావడంతో పాఠ శాల బోర్డులు తొలగిం చామని కాబట్టి విధ్యార్థులు ఎవరు కూడ అడ్మిషన్లు చేసుకొని మోసపోవద్దని పత్రిక ద్వారా సూచించారు.అక్కడ ప్రక్కనే పెట్రోలు బంకు ఉందని తెలుసు అయితే మేము అక్కడికి వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించి నివేదికలు జిల్లా అధికారులకు పంపుతామన్నారు.ఇప్పటి వరకు వారికి అధికారుల నుండి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు.



విధ్యార్థి నాయుడు శరత్

**ఆందోళనలు చేపడతాం : విధ్యార్థి నాయకుడు భాస్కర్ :** ఎలాంటి అనుమతులు లేకపోవడమే కాకుండా పక్కనే పెట్రోలు బంకు ఉన్న సంగతి తెలిసి కూడ విధ్యార్థుల జీవితాలను బలి చేసేందుకు సిద్ధమైన జీనియస్ గ్లోబల్ పాఠశాలపై విధ్యార్థులతో కలిసి ఆంధోళనలు చేస్తామని ఉధృతం విధ్యార్థి నాయకులు ఎఐయస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ అన్నారు.ఇప్పటికే ఆ పాఠశాల గురించి జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేశాం అయినా యాజమాన్యం వారు అహంకారంతో అడ్మిషన్లు చేసుకోవడమేంటని ఇది అధికారుల చేతగానితనానికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు.నిబంధనలకు విరుద్ధంగా పెట్రోలు బంకు పక్కన అధికారులు అనుమతులు ఏ విధంగా ఇస్తారని మండి పడ్డారు.అనుమతులు లేకున్నా అహంకారంతో అడ్మిషన్లు చేసుకుంటున్న యాజమాన్యంపై అధికారులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.